సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం । 27 । అక్టోబర్ । 2022

దేశభక్తి పెంపొందించుకోవాలి

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసు విధులు, ఆయుధాల వినియోగం, చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. 8లో



కారు బోల్తా.. ముగ్గురికి తీవ్ర గాయాలు 8లో

పాడేరు సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.



న్యూస్‌రీల్

ఘనంగా కార్తీక పూజలు



పాడేరులో ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సాక్షి, పాడేరు: జిల్లాలోని శివాలయాల్లో కార్తీక మాస పూజలు బుధవారం వేకువజాము నుంచి ప్రారంభమయ్యాయి. హుకుంపేట మండలం మత్స్యగుండం క్షేత్రంలో మత్స్యలింగేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అరకులోయలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయం, అనంతగిరి మండలంలోని బొర్రాగుహలులోని శివలింగానికి భక్తులు పూజలు నిర్వహించారు. పాడేరు ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయం, పాతపాడేరు, లగిశపల్లిలోని పురాతన శివాలయాలు, వంజంగి, గెడ్డంపుట్టు, తామరాపల్లి, తురాయిమెట్ట, వంతాడపల్లి శివాలయాల్లో కార్తీకమాస పూజలు ప్రారంభమయ్యాయి.

జీఎస్టీ ఫిర్యాదులకు వాట్సాప్ నంబర్

సాక్షి, విశాఖపట్నం: జీఎస్టీ చెల్లింపులు, ఇతర సమస్యలకు సంబంధించి వ్యాపారులు తమ సమస్యలు, ఫిర్యాదులు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాన్ని అమలు చేసింది. ఫిర్యాదుల కోసం ప్రత్యేక వాట్సాప్ నంబర్ 9154970483ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు విశాఖపట్నం రీజనల్ జీఎస్టీ ఆడిట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అదనపు కమిషనర్ శీతాళం శేఖర్ తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, మన్యం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పరిధిలోని వ్యాపారులకు ఈ వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని వివరించారు. కేవలం సమస్యలు, ఫిర్యాదులు మాత్రమే కాకుండా పన్ను ఎగవేతదారుల కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఈ నంబర్‌కు వాట్సాప్ ద్వారా అందజేయవచ్చని తెలిపారు. ఎగవేతదారుల సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

మొరాయించిన అరకు ఎంపీ వాహనం

ఆర్టీసీ బస్సులో ప్రయాణం



బస్సులో ప్రయాణిస్తున్న ఎంపీ మాధవి

కొయ్యూరు: అరకు ఎంపీ మాధవి ప్రయాణిస్తున్న వాహనం మొరాయించింది.ఆమె బుధవారం తండ్రి,దివంగత మాజీ ఎమ్మెల్యే దేముడు వర్ధంతి కార్యక్రమానికి వెలగలపాలెం వెళ్లారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ఆమె తిరిగి పయనమయ్యారు. అయితే ఆమెకు కేటాయించిన వాహనం స్టార్ట్ కాలేదు. డ్రైవర్ ప్రయత్నించినా వాహనం మొరాయించింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి వెలగలపాలెం నుంచి అల్లూరి జిల్లా కృష్ణదేవిపేట ఆర్టీసీ బస్సులో చేరుకున్నారు. ఆమె వెంట ఇద్దరు గన్‌మేన్లు ఉన్నారు.

తాగునీటికి అత్యంత ప్రాధాన్యం

ప్రతీ గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని అరకు ఎంపీ మాధవి అన్నారు. వెలగలపాలెంలో పంచాయతీ నిధులతో నిర్మించిన కుళాయిలను బుధవారం సర్పంచ్ రత్నంతో కలిసి ఆమె ప్రారంభించారు. బిందెతో నీళ్లను ఎంపీ మోసుకొని తీసుకువెళ్లారు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికి కుళాయిలు వేస్తూ వేస్తూ తాగునీటి కొరతను తీరుస్తున్నారని చెప్పారు. నేనుసైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకుడు కె.శివప్రసాద్, ఎంపీటీసీ అప్పారావు, గొడ్డేటి మహేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నీళ్లతో బిందెను తీసుకెళ్తున్న ఎంపీ మాధవి

మారుతున్న సాగు ఒరవడి

- ప్రకృతి వ్యవసాయంపై గిరి రైతు మొగ్గు
- పెరుగుతున్న సేంద్రియ ఎరువుల వినియోగం
- 20 వేల హెక్టార్లలో వివిధ రకాల పంటల సాగు
- ఆరోగ్యకరమైన దిగుబడి
- లాభదాయకంగా ఆదాయం
- మెరుగుపడుతున్న అన్నదాత ఆర్థిక పరిస్థితి

గిరి రైతుల సాగు విధానాల్లో చాలావరకు మార్పు వచ్చింది. **రసాయన ఎరువులు, పు**రుగు మందులకు స్వస్తి పలికి సాగుకు అవసరమైన **సహజసిద్ధమైన వనరు**లపైనే ఆధారపడుతున్నారు. తద్వారా ఆరోగ్యకరమైన **వ్యవసాయ ఉత్పత్తు**ల దిగుబడి సాధిస్తున్నారు. ఇది మంచి పరిణామంగా **నిపుణులు పేర్కొంటు**న్నారు. ఒకప్పుడు రైతులు పూర్తిగా రసాయన ఎరువులు, **పురుగు మందులపై**నే ఆధారపడి సాగు చేసేవారు. ఇప్పుడు అలా కాకుండా **ప్రకృతి వ్యవసాయా**నికి శ్రీకారం చుట్టారు. ఇందుకు వ్యవసాయ శాస్త్రవేత్తల **సలహా**లు, సూచనలు కూడా దోహదపడుతున్నాయి.



రాజవొమ్మంగిలో సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వరి పైరు

జిల్లాలో సాగవుతున్న ప్రధాన పంటలు (హెక్టార్లలో)

వరి (ఖరీఫ్)	50,723
పసుపు	10,476
రాజ్‌మా (రబీ)	9,600
రాగి, చిరుధాన్యాలు	20,000
ప్రకృతి విధానంలో సాగు	సుమారు 20 వేల హెక్టార్లు

ఎరువుల వినియోగం

అవసరమైనవి	6 వేల మెట్రిక్ టన్నులు
కొనుగోలు చేసినవి	3,790 మెట్రిక్ టన్నులు



ఘన జీవామృతాన్ని తయారు చేస్తున్న రైతులు

రాజవొమ్మంగి: జిల్లాలో సేంద్రియ ఎరువుల వినియోగం రోజు రోజుకు పెరుగుతోంది. దీని ప్రభావం ఎరువులు, పురుగు మందుల వినియోగంపై చూపింది. పర్యావరణానికి మేలు చేకూరే సాగు పద్ధతులను ఆచరించడం వల్ల ఆరోగ్యకరమైన ఉత్పత్తులను గిరి రైతులు సాధిస్తున్నారు. వీటికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నందున రైతులు ఆశించిన స్థాయిలో ధర పొందుతున్నారు. తద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకుంటున్నారు.

మెరుగుపడుతున్న భూమి స్థితిగతులు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పొందిన గిరి రైతులు సహజ సిద్ధంగా అందుబాటులో ఉండే వనరుల ఆధారంగా సాగు చేస్తున్నారు. రసాయన ఎరువులకు బదులు పశువుల గెత్తం, పాలేకర్ సూచించిన వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తున్నారు. దీనివల్ల భూమి స్థితిగతులు మెరుగుపడటం వల్ల ఆరోగ్యకరమైన అధిక దిగుబడులు సాధిస్తున్నారు.

సహజసిద్ధ ఎరువులతో..

గిరి రైతులు రసాయన ఎరువులకు బదులు గోమూత్రం, పేడ, వివిధ రకాల ఆకులు అలమలతో తయారు చేసే బీజామృతం, ఘన జీవామృతాన్ని సొంతంగా తయారు చేసుకుని వినియోగిస్తున్నారు. వీటి వినియోగం వల్ల పైరుకు చీడపీడల ప్రభావం తగ్గింది. అంతేకాకుండా దిగుబడులు కూడా పెరిగాయని రైతులు తెలిపారు. దీంతో రోజు రోజుకు రసాయన ఎరువుల రహిత సాగు విస్తీర్ణం పెరుగడం మంచి పరిణామంగా నిపుణులు చెబుతున్నారు.

రసాయన ఎరువులు, పురుగు మందులపై ప్రభావం

సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం గణనీయంగా పడిపోయింది. ఇందుకు అధికారిక గణాంకాలు ఆధారంగా నిలుస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌కు గాను 6 వేల మెట్రిక్ టన్నుల రసాయన ఎరువులు అవసరం. అయితే ఇప్పటివరకు రైతులు రైతు భరోసా కేంద్రాలద్వారా 1590, డీలర్ల ద్వారా 2,200 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులు కొనుగోలు చేసినట్టు అధికారవర్గాలు తెలిపాయి. ఈ లెక్కల ప్రకారం జిల్లాలో ఎరువుల వినియోగం సుమారు 40 శాతానికి పైగా తగ్గినట్టు స్పష్టమవుతోంది.

ప్రకృతి సాగు మంచి పరిణామం

సేంద్రియ విధానంపై గిరి రైతులు ఆసక్తి చూపడం మంచి పరిణామం. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించడం వల్ల భూమికి సహజస్థితి ఏర్పడుతోంది. అంతేకాకుండా పైరుకు అవసరమైన స్థాయిలో పోషకాలు అందడం వల్ల ఆరోగ్యకరమైన దిగుబడులు సాధ్యమవుతాయి.

–విజయ్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, వ్యవసాయశాఖ, రంపచోడవరం

తగ్గిన ఎరువుల వినియోగం

జిల్లాలో రసాయన ఎరువుల వినియోగం తగ్గి, సేంద్రియ ఎరువుల వినియోగం పెరిగింది. ఇది గిరి రైతుల్లో చైతన్యానికి ఉదాహరణగా చెప్పవచ్చు. పూర్తిగా వారి సాగు విధానాల్లో మార్పు కనిపిస్తోంది. రానున్న రోజుల్లో రసాయన ఎరువుల వినియోగం బాగా తగ్గే అవకాశం ఉంది. ఇందుకు ప్రస్తుత గణాంకాలే ఉదాహరణ

– రమేష్, డీఎం, మార్క్‌ఫెడ్, పాడేరు

నాడు–నేడు పనులు వేగవంతం

- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే
- అధికారులతో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: ఏజెన్సీలోని మంజూరైన నాడు–నేడు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆదేశించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీడీవోలు, ఇంజనీర్లు, ఉపాధిహామీ ఏపీవోలు, డీడీ ఇతర అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో ఫేజ్–2 నాడు–నేడులో 173 పనులు మంజూరు కాగా వీటిలో ముందుగా 152 పనులకు నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. అడ్డతీగల మండలంలో 30, దేవీపట్నం 17, గంగవరం 15, మారేడుమిల్లి 8, రాజవొమ్మంగి 35, రంపచోడవరం 39 , వై రామవరం 29 మంజూరైనట్లు తెలిపారు. ఇసుక, ఐరన్, ఇటుకలు రేటు తక్కువగా ఉన్నచోట కొనుగోలు చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన మెటీరియల్ వివరాలు అప్‌లోడ్ చేయాలన్నారు. ఉపాధిహామీ పథకానికి సంబంధించి జాబ్‌కార్డుదారులు, కల్పించిన పనుల వివరాలు తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల భవన నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రారంభించిన పనులకు సంబంధించి ఫొటోలను అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. డీడీ సీహెచ్ శ్రీనివాసరావు, ఈఈ డేవిడ్‌రాజ్, ఏపీడీ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

- సాంకేతిక సమస్యలపై దృష్టి
- సీజీఆర్‌ఎఫ్ ఛైర్మన్ సత్యనారాయణ



విద్యుత్ వినియోగదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న సీజీఆర్‌ఎఫ్ ఛైర్మన్ సత్యనారాయణ

సాక్షి,పాడేరు: విద్యుత్ వినియోగంతో పాటు సరఫరా ఇతర సాంకేతిక సమస్యల పరిష్కారానికి చరర్యలు తీసుకుంటున్నామని వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్‌ఎఫ్) ఛైర్మన్, రిటైర్డ్ న్యాయమూర్తి సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు, విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయంలో వినియోగదారులతోను వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాలలో సాంకేతిక శిక్షణ పొందుతున్న వివిధ గ్రూపుల విద్యార్థులకు విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారుల నుంచి పలు సమస్యలపై వినతిపత్రాలను ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ పంపిణీలో ఎలాంటి సమస్యలు ఉన్న వెనువెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. వారు కూడా పరిష్కరించని పక్షంలో సీజీఆర్‌ఎఫ్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం సీతమ్మధారలో ఉందని, అక్కడ మూడవ అంతస్తులో సీజీఆర్‌ఎఫ్ కార్యాలయం పనిచేస్తుందన్నారు. వినియోగదారులు ఫోన్లో కూడా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. టోల్‌ఫ్రీ నంబర్ 1912ను కూడా వినియోగించుకోవాలన్నారు. 0891–2564707 నంబర్‌కు ఫోన్, 0891–2701055 నంబరుకు ఫ్యాక్స్‌లో కూడా ఫిర్యాదు పత్రాలు పంపవచ్చునన్నారు. విద్యుత్ పంపిణీ, సరఫరా, అధిక బిల్లులు, ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినా సీజీఆర్‌ఎఫ్ ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్‌ఎఫ్ సభ్యులు హరిబాబు, డాక్టర్ ఆర్.సురేంద్రకుమార్, ఏపీఈపీడీసీఎల్ పాడేరు ఈఈ మల్లికార్జునరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అరకు సమగ్రాభివృద్ధే సీఎం లక్ష్యం

- పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు విడుదల
- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



సాక్షి,పాడేరు: అరకులోయ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తగిన చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. ఈ వివరాలను బుధవారం ఆయన 'సాక్షి'కి ఫోన్లో తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎంవో కార్యాలయంలో సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఇతర అధికారులతో సమీక్షించినట్టు ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి మంజూరైన నిధుల వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు.

- ముంచంగిపుట్టు మండలం సుజనకోటలో ఆదివాసీ నేచురల్ వెల్‌నెస్ సెంటర్ నిర్మాణం, టూరిజం అభివృద్ధి, పెదబయలు సమీపంలోని అరడకోట, పలు జలపాతాల అభివృద్ధికి రూ.4 కోట్లు మంజూరయ్యాయి. అనంతగిరి మండలంలోని బీంపోలు ప్రాంతంలో రామచంద్రపురం వంతెన నిర్మాణానికి రూ.4 కోట్లు కేటాయించారు.
- మారుమూల గ్రామాలకు రోడ్లు, వంతెనల నిర్మాణాన్ని ఎస్సీపీ నిధులు రూ.20.25 కోట్లతో చేపట్టనున్నారు. ఈ నిధులతో చేపట్టనున్న పనుల వివరాలను ఎమ్మెల్యే తెలిపారు. డుంబ్రిగుడ మండలంలోని బిళ్లకోట- రామచంద్రపురం రోడ్డులో వంతెన నిర్మాణానికి రూ.2.75కోట్లు, ఇదే మండలంలోని చంపాపట్టి గెడ్డపై వంతెన నిర్మాణానికి రూ.3.75 కోట్లు సీఎం మంజూరు చేశారు.
- అనంతగిరి మండలం రొంపలి ప్రాంతంలో జీలుగులపాడులో గోస్తని నదిపై వంతెన నిర్మాణానికి రూ.2.20కోట్లు, పెదబయలు మండలం సీకరి నుంచి కుడాసింగి మీదుగా లబ్బరి, అలమగుండం రోడ్డు నిర్మాణానికి రూ.2.50 కోట్లు కేటాయించారు.
- అనంతగిరి మండలంలోని కాకిమాను వలస నుంచి సరవన్నపాలెం రోడ్డులో బ్రిడ్జి నిర్మాణానికి రూ.2కోట్లు, డుంబ్రిగుడ మండలంలోని లోగిలి గెడ్డపై వంతెన నిర్మాణానికి రూ.1.80కోట్లు మంజూరయ్యాయి.
- అరకులోయ మండలంలోని అంటిపర్తి, మొర్రిగుడ బీటీ రోడ్డు అభివృద్ధికి రూ.1.95 కోట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు వసతి సౌకర్యాలకు రూ. కోటి, ముంచంగిపుట్టులోని పోస్టుమెట్రిక్ కాలేజ్ హాస్టల్‌కు రూ.60 లక్షలు, అనంతగిరిలోని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ కార్యాలయానికి రూ.50లక్షలు, అరకులోయలోని డివిజన్ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ కార్యాలయానికి రూ.50లక్షలు మంజూరు చేశారు.
- ముంచంగిపుట్టు మండలంలోని రాళ్లపుట్టు, ఏనుగురాయి రోడ్డులో లోలెవెల్ కాజ్‌వే నిర్మాణానికి రూ.80లక్షలు, పెదబయలు మండలంలోని జాముగుడ నుంచి గుంజివాడ పోయే రోడ్డులో పెద్దగెడ్డపై వంతెన నిర్మాణానికి రూ.2కోట్లు, లండులు నుంచి గిన్నెలకోట రోడ్డులో వంతెన నిర్మాణానికి రూ.1.40కోట్లు, సరియాపల్లి నుంచి కోరాపల్లి వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరైనట్టు ఎమ్మెల్యే పాల్గుణ తెలిపారు.
- అరకులోయ మండలంలోని రణజిల్లెడ వద్ద రూ.96.50లక్షలతో మినీ చెక్‌డ్యాం నిర్మాణం చేపడుతున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఇది పూర్తయితే 110 ఎకరాలకు సాగునీరు పుష్కలంగా అందడమే కాకుండా పద్మాపురం, అరకులోయ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. అరకులోయలోని మహిళా డిగ్రీ కళాశాలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులు నియామకంపై కూడా చర్చించినట్టు ఎమ్మెల్యే తెలిపారు.

కాఫీ రైతులకు గిట్టుబాటు ధర

జీసీసీ డీఎం సింహాచలం



గిరిజనులతో మాట్లాడుతున్న డీఎం సింహాచలం

చింతపల్లి: గిరిజన రైతులు పండించిన కాఫీకి గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని గిరిజన సహకార సంస్థ చింతపల్లి డివిజనల్ మేనేజర్ సింహాచలం అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కాఫీ రైతులకు అవగాహన కల్పించారు. గతంలో జీసీసీ కాఫీ కొనుగోలు చేయకపోవడం వల్ల వ్యాపారులు నిర్ణయించిన ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. 2015–16 తరువాత పరిస్థితి మారిందన్నారు. జీసీసీ మంచి ధరలు ప్రకటించడంతో వ్యాపారులు కూడా అదే ధరలకు కొనాల్సి వస్తుందన్నారు. ఈ ఏడాది 80 మెట్రిక్ టన్నుల క్లీన్ కాఫీ, 132 మెట్రిక్ టన్నుల చెర్రీ కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. క్లీన్ కాఫీ ధర కిలో రూ.270, చెర్రి ధర కిలో 135గా ప్రకటించామన్నారు. రూ.4.7కోట్లతో అటవీ వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.17లక్షల విలువైన ఉత్పత్తులు కొనుగోలు చేశామని చెప్పారు. జీసీసీ సేవలను గిరిజనులు సద్వినియోగం చేసుకుని వ్యాపారుల దోపిడీ నుంచి బయటపడాలని ఆయన రైతులకు సూచించారు.

జాతీయ స్థాయి పోటీలకు డీఏవీ విద్యార్థులు



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో జెన్‌కో అధికారులు, ఉపాధ్యాయులు

సీలేరు: గూడెం కొత్తవీధి మండలం అప్పర్ సీలేరు ఏపీపీ జెన్‌కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఏవీ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారు. ఇటీవల బానూరు బీడీఎల్, డీఏవీ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించిన జోనల్ మీట్‌లో ఇక్కడి డీఏవీ పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఖోఖో, కబడ్డీ పోటీల్లో సత్తాచాటారు. వీరిలో ఐదుగురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఖోఖోకు సంబంధించి టెన్త్‌కు చెందిన కె.దేవర్షిని, కె.షారోన్, పి.కావ్య, 8వ తరగతి విద్యార్థిని కె.సృజన. కబడ్డీ జట్టుకు టెన్త్ విద్యార్థి కె. నవీన్‌కుమార్ ఎంపికైన వారిలో ఉన్నారు. వీరంతా వచ్చేనెలలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనున్నారు. వీరికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు కమలాకర్‌ను ఏపీపీ జెన్‌కో ఎస్‌ఈఈఎల్‌ఎంసీ ఛైర్మన్ ప్రశాంత కుమార్, ఈఈ జాకేర్ హుస్సేన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రామచంద్రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

త్వరితగతిన నిర్మాణాలు

- నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి
- ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆదేశం



వేటమామిడి వద్ద ఏకలవ్య పాఠశాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పీవో సూరజ్‌గనోరే

అడ్డతీగల: ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టిన నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే ఆదేశించారు.అడ్డతీగల మండలంలోని పలు చోట్ల ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన వివిధ నిర్మాణాలను బుధవారం ఆయన పరిశీలించారు. దీనిలో భాగంగా అచ్చియ్యపేటలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టు పరిశీలించిన అనంతరం అప్రోచ్ పనులు నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. వేటమామిడి వద్ద రూ.20 కోట్లతో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణం చేపట్టిన ప్రాంతాన్ని పీవో సందర్శించారు. పనులను పరిశీలించారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ఈఈ డేవిడ్‌రాజు, డీఈ శ్రీనివాసరావు, ఏటీడబ్ల్యూవో హాసిని తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

- ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ హెచ్చరిక
- వి.కోడాపల్లి ఉపాధ్యాయినికి ఒక రోజు జీతం కట్
- ఏఎన్‌ఎం, హెచ్‌ఎం, డిప్యూటీ వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు



ఎకో పల్పింగ్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పీవో గోపాలకృష్ణ

జి.మాడుగుల: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తే కఠిన చర్యలు తప్పవని పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ హెచ్చరించారు. మండలంలో పలు గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. కంబాలుబయలు గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఏకో పల్పింగ్ యూనిట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం వి.కోడాపల్లిలో ఎంపీయూపీ పాఠశాల, నుర్మతిలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వి కోడాపల్లిలో పాఠశాలలోని ఉపాధ్యాయిని కె వెంకటలక్ష్మి విధులకు హాజరుకాకపోవడంతో గుర్తించిన పీవో ఒక్క రోజు జీతం నిలుపుదల చేయాలని ఆదేశించారు. నుర్మతి ఆశ్రమ పాఠశాలలో మూడు నెలలకోసారి డిప్యూటీ వార్డెన్‌ను మార్చలేదని, తరచూ సెలవులు పెడుతున్నందున హెచ్‌ఎం రూపవతికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేయకపోవడంతో డిప్యూటీ వార్డెన్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చారు. వనల్బ సబ్ సెంటర్ మూతపడి ఉండటంతో ఏఎన్‌ఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఎంహెచ్‌వోను పీవో ఆదేశించారు. భీరం, బొయితిలి, వంతాల, నుర్మతి సచివాలయాలను ఆయన సందర్శించారు. ఆయా సచివాలయాల్లో రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామ సమస్యలును సచివాలయం పరిధిలోనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఈఈ డీవీఆర్‌ఎం రాజు, డీఈ అనుదీప్, ఏఈ దేముళ్లు పాల్గొన్నారు.

పెండింగ్ పనులకు నిధులు మంజూరు

సాక్షి,పాడేరు: ప్రభుత్వ ప్రాధాన్య భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, వీటికి సంబంధించి పెండింగ్ పనులకు అవసరమయ్యే రూ.25 లక్షలు మంజూరు చేస్తామని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. బుధవారం అన్ని మండలాల ఎంపీడీవోలు, ఉపాధిహామీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సీడీపీవోలతో జూమ్ సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ, రైతు భరోసా, సచివాలయాలు, పాఠశాలల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. సీడీపీవోలు అంగన్‌వాడీల భవన నిర్మాణాలను, ఎంఈవోలు మనబడి నాడు–నేడు పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి నాడు–నేడు వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. ఉపాధి పనులు ప్రతి మండలంలో రోజుకు 5 వేల మందికి కల్పించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. నాడు–నేడు ఆస్పత్రుల అభివృద్ధి పనులు వెంటనే పూర్తిచేయాలని సూచించారు. తాజంగిలో స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులపై పీవో సమీక్షించారు. గిరిజన సంక్షేమ ఈఈ డీవీఆర్ ఎం రాజు, పంచాయతీరాజ్,ఆర్‌అండ్‌బీ ఈఈలు కొండయ్యపడాల్, లావణ్యకుమార్, బాలసుందర బాబు, డీఎల్పీవో కుమార్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో హెచ్‌సీకి గాయాలు

కశింకోట: తాళ్లపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ గాయపడిన సంఘటనపై బుధవారం కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ ఆదినారాయణరెడ్డి తెలిపారు. రావికమతం పోలీసు స్టేషన్‌లో హెచ్‌సీగా పని చేస్తున్న ఎంవీఆర్ నాగేశ్వరరావు ఈ నెల 24న అనకాపల్లి నుంచి యలమంచిలికి మోటారు సైకిల్‌పై వెళుతుండగా మార్గమధ్యంలో తాళ్లపాలెం కూడలి వద్ద నర్సీపట్నం వైపు నుంచి వస్తున్న మోటారు సైకిల్ ఢీకొందన్నారు. దీంతో కుడి కాలికి దెబ్బలు తగిలి గాయపడడంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ బుధవారం ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మామిడిపాలెంలో తాటాకిల్లు దగ్ధం


అగ్నికి ఆహుతైన ఇల్లు

అడ్డతీగల: మండలంలోని మామిడిపాలెంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పీరు రామకృష్ణకు చెందిన తాటాకిల్లు దగ్ధం అయ్యింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంబవించినట్టు చెబుతున్నారు. ప్రమాదంలో రూ.3 లక్షలు వరకూ ఆస్తినష్టం సంభవించిందని భావిస్తున్నారు. పీరు రామకృష్ణ ఇంటిలోని 20 బస్తాల ధాన్యం, రూ.2 లక్షలు విలువైన గృహోపకరణాలు దగ్ధం అయ్యాయని, కట్టుబట్టలతో పాటు నిత్యం వాడుకునే అన్ని వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయని బాధితులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

ఉత్సవంలో రగడ

కోటవురట్ల: పాములవాకలో రెండు కులాల మధ్య రగడ రేగింది. రెండు రోజుల క్రితం గౌరీపరమేశ్వరుల ప్రతిమల ఊరేగింపు సందర్భంగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రామాలయం వద్ద కోలాటం చేస్తుండగా బీసీ కులానికి చెందిన బాలికలు తిలకిస్తున్నారు. ఇందులో ఓ బాలికను ఎస్సీ కులానికి చెందిన యువకుడు ఫొటో తీశాడని దాంతో గొడవ జరిగినట్టు తెలుస్తోంది. ఇది పెద్దల వరకు వెళ్లి ఇరువురిని మందలించినప్పటికీ వాట్సప్‌లో రెచ్చగొట్టేలా స్టేటస్‌లు పెట్టడంతో రెండు కులాల మధ్య గొడవ పెరిగినట్టు తెలుస్తోంది. ఈ వివాదం కాస్తా పరస్పర దాడులకు దారితీసింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంతింపజేసే ప్రయత్నం చేశారు.

దేశభక్తి పెంపొందించుకోవాలి


పెదబయలులోని ఓపెన్‌హౌస్‌లో తుపాకీతో గిరిజన విద్యార్థి


కాకరపాడులో విద్యార్థులకు ఆయుధాల వినియోగాన్ని వివరిస్తున్న ఎస్‌ఐలు


జి.మాడుగులలో తుపాకుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాస్

సాక్షి, పాడేరు: జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్లలో బుధవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. పాడేరులో సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ హౌస్‌లో విధి నిర్వహణలో పోలీసు పార్టీలు ఉపయోగించే తుపాకులు, ఆయుధాలను ప్రదర్శించి, వాటి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పెదబయలు: విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ చర్యర్ రాజ్, ఎస్‌ఐ పి.మనోజ్‌కుమార్ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ మేరకు ప్రజా రక్షణ కోసం పోలీసులు ఉపయోగించే వివిధ ఆయుధాల పనితీరుపై స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు, సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణ చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. పోలీసులు, పాఠశాలల ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించేది పోలీసు శాఖ

కొయ్యూరు: ప్రజల కోసం ప్రాణాలు అర్పించేది పోలీసుశాఖ ఒక్కటేనని కొయ్యూరు, మంప ఎస్‌ఐలు రాజారావు, లోకేష్ కుమార్ అన్నారు. కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణ కోసం వినియోగించే పలు ఆయుధాల గురించి విద్యార్థులకు వివరించారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. ప్రతీ ఒక్కరు పోలీసు విధులను తెలుసుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. విద్యార్థుల లక్ష్యం ఏర్పాటు చేసుకొని, దాన్ని సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ప్రిన్సిపాల్ సత్యరాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయం

జి.మాడుగుల: ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్, విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. సమాజంలో పోలీసుల విధులు, ప్రజలకు శాంతి భద్రతలు కల్పించేందుకు శతృవుపై పోరు, ఉపయోగించే ఆయుధాల గురించి, పోలీసుస్టేషన్‌లో నమోదయ్యే కేసులకు సంబంధించిన సెక్షన్లు, జైలు శిక్షలు తదితర విషయాలపై విద్యార్థులకు ఎస్‌ఐ అవగాహన కల్పించారు. వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విజేత విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోలీస్ సిబ్బంది చినబాబు, అప్పలరాజు, కిశోర్ తదితరలు పాల్గొన్నారు.


తుపాకుల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఆర్‌పీఎఫ్ పోలీసులు

సారా స్వాధీనం: ఐదుగురి అరెస్టు


సారాతో పట్టుబడిన నిందితులు


రాపల్లిలో సారా, పులుపును ధ్వంసం చేస్తున్న మహిళా పోలీసులు

కొయ్యూరు: మంప,కొయ్యూరు ఎస్‌ఐలు లోకేష్‌కుమార్, రాజారావు ఒకేసారి వారి స్టేషన్ల పరిధిలో నాటుసారా విక్రయిస్తున్న వారిపై దాడులు చేశారు. 55 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేశారు. కొయ్యూరు పరిధిలో సింగవరం, సూరేంద్రపాలెంలో నాటుసారా విక్రయిస్తున్న ముగ్గురిని పట్టుకుని వారి నుంచి 45 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. మంప పరిధిలో బూరుగుపాలెం వద్ద సారా విక్రయిస్తున్న మహిళ వద్ద పది లీటర్లను స్వాధీనం చేసుకున్నారు.

అరకులోయ రూరల్: నాటు సారా తరలిస్తుండగా ఒక్కరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్‌ఐ సంతోష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సరభగుడ హౌసింగ్ కాలనీకి చెందిన టొంటోని కొండలరావు చిన్నలబుడు పంచాయతీ పరిధిలో గల వజ్రలమెట్ట సమీపంలో 120 లీటర్ల సారాను తరలించడానికి సిద్ధంగా ఉందన్న సమాచారంతో తనిఖీ చేయగా నిందితుడు సారాతో పట్టుబడినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితుడిపై గతంలో కూడా పోలీస్ కేసులు ఉన్నట్టు తెలిపారు.

జి.మాడుగుల: మండలంలో బొయితిలి పంచాయతీ రాపల్లి గ్రామంలో బుధవారం నాటు సారా తయారీ కేంద్రాలపై మహిళా పోలీసులు దాడులు నిర్వహించారు. రాపల్లి గ్రామంలో నాటుసారాతో పాటు దానికి వినియోగించే బెల్లం పులుపును సుమారు 5000 లీటర్లను మహిళా పోలీసులు ఉమామహేశ్వరి, కోటేశ్వరి, సుబ్బలక్ష్మి, కల్పన, మౌనికలు కలసి ధ్వంసం చేశారు. నాటుసారా తయారీ, విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సచివాలయ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం


రంపచోడవరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సచివాలయ ఉద్యోగి విశ్వనాథ్

మారేడుమిల్లి: మండలంలోని గుజ్జుమామిడి వలస గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రంపచోడవరం గ్రామానికి చెందిన బొడ్డపల్లి విశ్వనాథ్ మారేడుమిల్లిలో అద్దె ఇంట్లో కుటుంబంతో నివాసం ఉంటూ, మండలంలోని గుజ్జుమామిడి వలస గ్రామ సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. తాను నివాసం ఉంటున్న ఇంట్లో బుధవారం రాత్రి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని గమనించిన భార్య ఉమా స్థానికుల సహాయంతో పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలు కోసం రంపచోడవరం ఏరియా అనుపత్రికి తరలించారు. విశ్వనాథ్ ఉద్యోగ ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నెరవేరిన డివిజన్ కల


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు

చింతూరు: చింతూరు రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల తదితరులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కొత్తగా చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో పోలవరం ముంపు మండలాలైన చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక మండలాల ప్రజల కల నెరవేరిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు రెవెన్యూ డివిజన్ ఆవశ్యకతను ఎమ్మెల్యే ధనలక్ష్మి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి డివిజన్ ఏర్పాటు చేయడంలో సఫలీకృతమైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ వాసుల తరఫున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ప్రకటించారు. వైస్ ఎంపీపీ సుధాకర్, సర్పంచ్ కన్నారావు, మండల పార్టీ కన్వీనర్ రామలింగారెడ్డి, కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

కారు బోల్తా.. ముగ్గురికి తీవ్ర గాయాలు




తీవ్రంగా గాయపడిన జమిలాభాను, ఇంతియాజ్, నూర్ అయేషా

సాక్షి, పాడేరు: పాడేరుకు సమీపంలోని సేరిబయలు చర్చి ప్రాంతంలో బుధవారం ఉదయం కారు అదుపు తప్పి బోల్తా కొట్టిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. విశాఖపట్నం నుంచి పాడేరుకు కారులో బయలుదేరారు. మరో 10 నిమిషాలలో పాడేరు చేరుకునే లోపు ఈ ప్రమాదం జరిగింది. కారును నడిపిన రియాజ్‌కు నిద్రమత్తు కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో తల్లి జమిలాభాను(43), కుమారుడు (డయాలిసిస్ బాధితుడు) ఇంతియాజ్(23), కుమార్తె నూర్ అయేషా(13)లకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యసేవలు కలిపించారు. వారి పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో కేజీహెచ్‌కు తరలించారు. ఇంతయాజ్‌కు విశాఖలో మంగళవారం డయాలిసిస్ చేయించి, ఉదయాన్నే విశాఖ నుంచి కారులో బయలుదేరారు. ఈ ప్రమాదం జరగడంపై స్థానిక ముస్లీం కుటుంబాలు విచారం వ్యక్తం చేసాయి.

నియోజకవర్గం అభివృద్ధికి నిధులు విడుదల

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: పంచాయతీ అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైనట్టు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. ఆయన బుధవారం మాట్లాడుతూ నియోజవర్గంలోని ఆరు మండలాలకు ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగా అరకులోయ మండలానికి- రూ.1,14,08,626, అనంతగిరి-రూ.1,12,51,107, డుంబ్రిగుడ-రూ.1,00,35,844, హుకుంపేట-రూ.1,09,26,255, పెదబయలు-రూ.1,07,46,513, ముంచంగిపుట్టు మండలానికి రూ.1,05,01,129 నిధులు మంజూరైనట్టు తెలిపారు. ఆయా నిధులతో మరింత వేగవంతంగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

సంతలో సీఆర్‌పీఎఫ్ సేవలు

చింతూరు: సీఆర్పీఎఫ్ ఈ-42 బెటాలియన్ ఆధ్వర్యంలో బుధవారం వారపు సంతలో ఆహారం పంపిణీ చేశారు. బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ దివాకరరావు ఆధ్వర్యంలో 70 మందికి భోజన ప్యాకెట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే గిరిజనులు ఆకలికి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో భోజనం ప్యాకెట్లు అందచేసినట్టు తెలిపారు. సీఆర్పీఎఫ్ ఎస్‌ఐ జాన్ ఇన్‌బరాజ్, ఏఎస్‌ఐ సెల్వకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


భోజన ప్యాకెట్లు అందచేస్తున్న సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్

తండ్రి ఆశయసాధనకు కృషి

- అరకు ఎంపీ మాధవి
- వెలగలపాలెంలో దేముడు వర్థంతి


పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీ మాధవి, కుటుంబ సభ్యులు


దేముడు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అరకు ఎంపీ మాధవి, సీపీఐ నేతలు

కొయ్యూరు: తండ్రి, దివంగత చింతపల్లి మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని అరకు ఎంపీ మాధవి అన్నారు. వెలగలపాలెంలో బుధవారం దేముడు ఎనిమిదో వర్ధంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి భర్త శివప్రసాద్‌తో కలిపి నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆయన నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉన్నారని చెప్పారు. నిత్యం ప్రజల సమస్యలు పరిష్కారం చేసేందుకు తపన పడేవారన్నారు. అసెంబ్లీలో ప్రతీసారి ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలను లేవనెత్తేవారని ఎంపీ పేర్కొన్నారు. అనంతరం ఎంపీ దంపతులు 200 మంది పేదలకు చీరలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ వారా నూకరాజు, ఎంపీటీసీ బిడిజన అప్పారావు, ఎంపీ సోదరుడు మహేష్, తల్లి చెల్లయమ్మ, కుటుంబ సభ్యులు, శరభన్నపాలెం సర్పంచ్ కె.సత్యనారాయణ, వెలగలపాలెం సర్పంచ్ ఇరువాడ రత్నం పాల్గొన్నారు. దేముడు విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, అనకాపల్లి జిల్లాకు చెందిన బాలేపల్లి వెంకటరమణ, కొయ్యూరు మండల కార్యదర్శి ఇరువాడ దేముడు, మాకిరెడ్డి రామునాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బాలికల గురుకుల కళాశాల తరలింపుపై విచారణ


భవనాలను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

వై.రామవరం: మండలంలోని పి.యర్రగొండ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను మరోచోటకు తరలింపుపై బుధవారం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే విచారణ నిర్వహించారు. ప్రస్తుతం ఆ కళాశాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో నడుస్తోంది. అయితే ఆ కళాశాలను మండలంలోని యార్లగడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆవరణలోని అదనపు భవనంలోకి మార్చేందుకు సన్నాహాలపై సమస్యలు తలెత్తాయి. దీనిపై

ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాదరామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావులతో పీవో సమావేశమై విచారణ నిర్వహించారు. అనంతరం ఏకలవ్య పాఠశాల ఆవరణలోని భవనాలను, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం యర్లగడ్డ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాలలోని అదనపు భవనాన్ని కూడా పరిశీలించారు. అక్కడ నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. ఆభవనంలోకి కళాశాలను మార్పు చేసే విషయంపై యార్లగడ్డ పాఠశాల హెచ్ఎం మద్దికొండ ఝాన్సీరాణీతో చర్చించారు. అనంతరం యార్లగడ్డ, వై.రామవరం గ్రామ సచివాలయాలను సందర్శించి, అక్కడ అందిస్తున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ విభాగం ఈఈ డేవిడ్‌రాజు, తహసీల్దార్ కె.సుధాకర్, ఏపీవో ప్రకాశరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పురుగు మందు తాగి గిరిజనుడు మృతి


మృతుడు సుబ్బారావు

చింతపల్లి రూరల్: పురుగు మందు తాగి పరిస్థితి విషమంగా ఉన్న గిరిజనుడిని బుధవారం చింతపల్లి ఆసుపత్రికి తరలించారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా అతను మృతి చెందినట్టు స్థానిక వైద్యులు తెలిపారు. జి.మాడుగుల మండలం వంతల మామిడికి చెందిన గెమ్మెలి సుబ్బారావు(47) మంగళవారం సాయంత్రం కుటుంబ కలహాల కారణంగా పురుగు మందు తాగాడు. పరిస్థితి విషమంచడంతో సమీపంలోని లోతుగెడ్డ పీహెచ్‌సీకి తరలించారు. ఇక్కడ నుంచి చింతపల్లి సీహెచ్‌సీకి తరలించారు. అయినప్పటికీ నియంత్రణలోకి రాకపోవడం వల్ల నర్సీపట్నం తరలిస్తుండగా అతను మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

పోలీసుల రక్తదానం


రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న సీఐ జీడీ బాబు

అరకులోయ రూరల్: స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో బుధవారం అరకు సీఐ జీడీ బాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అరకులోయ, డుంబ్రిగుడ, అనంతగిరి మండలాల ఎస్‌ఐల ఆధ్వర్యంలో 60 మంది సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఇప్పటివరకు తాను 52 సార్లు రక్తదానం చేసినట్టు చెప్పారు. ఎస్‌ఐలు రాము, సంతోష్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా దీనిని నిర్వహించారు.

దుకాణాలపై దొంగలు పడ్డారు..


చోరీ విషయమై వివరాలు సేకరిస్తున్న ఎస్‌ఐ నారాయణరావు

కోటవురట్ల: గుర్తు తెలియని దుండగులు దుకాణాలను దోచేయడానికి విఫలయత్నం చేశారు. నగదు దొరకక డీలాపడి వరుసగా ఒక్కో దుకాణాన్ని తెరుస్తూ విశ్వ ప్రయత్నం చేశారు. వివరాల్లోకి వెళితే కోటవురట్లలోని ప్రధాన కూడలిలో దుకాణాలను దోచేయడానికి కొందరు వ్యక్తులు తీవ్ర ప్రయత్నం చేశారు. మంగళవారం తెల్లవారు జామున ఒంటిగంట సమయంలో మెయిన్‌రోడ్డుకు వచ్చిన దుండగులు తొలుత వీధి దీపాలను ఆర్పివేసి సీసీ కెమెరాలను పనిచేయకుండా చేశారు. ఆ తరువాత వరుసగా మూడు కిరాణా షాపుల తాళం కప్పలు పగలగొట్టి లోపలకు వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. షట్టర్ తాళాలు రాకపోవడంతో అక్కడికి దగ్గరలోనే ఉన్న రెండు కిళ్లీ బడ్డీల తలుపులు పగలగొట్టి లోపలకు ప్రవేశించి పడాల బాబా అనే వ్యక్తి బడ్డీలో ఉన్న రూ.4 వేలు నగదు పట్టుకుపోయారు. ఆ తరువాత ఎలక్ట్రికల్ షాప్ తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి క్యాష్ బాక్స్‌లో ఉన్న రూ.3 వేల నగదును చోరీ చేశారు. ఇక్కడ సీసీ కెమెరాలో దుండగులు తాళం పగలగొడుతున్న దృశ్యాలు రికార్డయ్యాయి. లోపలకు వచ్చాక సీసీ కెమెరా వైర్లు తెంపేశారు. అక్కడి నుంచి వంతెనకు సమీపంలో ఉన్న మందుల షాపు తెరిచి ఏమీ లేకపోవడంతో వదిలేసి వెళ్లిపోయారు. ఉదయం దుకాణాలు తెరిచేందుకు వచ్చిన వర్తకులకు తాళాలు పగలగొట్టి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా మొత్తం అక్కడ ఉన్న 9 షాపుల్లో చోరీకి ప్రయత్నం చేసినట్టు గుర్తించారు. ఇందులో ముగ్గురు యువకులు పాల్గొన్నట్టుగా సీసీ ఫుటేజ్‌లో తెలుస్తోంది. ఎస్‌ఐ నారాయణరావు సిబ్బందితో కలిసి తాళాలు పగలగొట్టిన షాపులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్ షాప్‌లో సీసీ ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై శ్రీ మరిడిమాంబ వర్తక సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి ఆంజనేయులు పోలీసులకు వర్తకులతో కలిసి బుధవారం ఫిర్యాదు చేశారు.

ఉమ్మలాడలో ఉద్రిక్తత

మునగపాక: మండలంలోని ఉమ్మలాడలో బుధవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. గ్రామకంఠం స్థలాన్ని ఆక్రమించుకొని పూరి గుడిసెలు ఏర్పాటు చేసుకున్న వారిని ఖాళీ చేసేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడాన్ని కొంతమంది అడ్డుకున్నారు. పోలీసులు రంగప్రవేశం చేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది. గ్రామకంఠం స్థలంలో ఏళ్ల తరబడి కొంతమంది పూరిగుడిసెలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. సచివాలయం , వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటుకు స్థలం లేకపోవడంతో గ్రామకంఠాన్ని ఎంచుకున్నారు. వారం రోజుల క్రితం సంబంధిత స్థలాన్ని ఖాళీ చేయాలని ఆక్రమణ దారులకు చెప్పినా ఫలితం లేకపోవడంతో బుధవారం అధికారులు ప్రభుత్వ భవనాలకు మార్కింగ్‌కు సిద్ధమవుతుండగా ఆక్రమణ దారులు అడ్డుకున్నారు. వారి మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసుల రంగప్రవేశంతో సమస్య సద్దుమణిగింది.

క్లుప్తంగా

గసభలో పశు వైద్య శిబిరం

డుంబ్రిగుడ: గసభ పంచాయతీ లోగెలి, గసభ, గొందిగుడ, అడ్రగుడ తదితర గ్రామాల్లో పశువైద్యాధికారులు గౌతమ్, రాజశ్రీ సూచనల మేరకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 312 పశువులకు లంపీ వ్యాధి సోకకుండా ముందస్తుగా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం రైతులకు అవగాహన కల్పించారు. అప్పారావు, త్రినాథ్, అనంతరావు, ప్రకాష్, జానకి, మహేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడి మృతి


నాగేశ్వరరావు(ఫైల్)

ముంచంగిపుట్టు: వనభసింగి పంచాయతీ కేంద్రంలో ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మట్టం నాగేశ్వరరావు(42) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. మంగళవారం రాత్రి పరిస్థితి విషయంగా ఉండడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించగా వైద్య సేవలు పొందుతూ తుదిశ్వాస విడిచినట్టు కుటుంబీకులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంఈవో చెల్లయ్య, గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శేషాద్రి, కృష్ణారావు, మాలయ్య, ఉపాధ్యాయులు, వివిధ పార్టీల నేతలు నాగేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందిస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల: మామిడిపాలెంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన పీరు రామకృష్ణ కుటుంబాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం, కూరగాయలు, వంట సామగ్రి, రూ.2 వేలు నగదు తక్షణ సాయంగా అందజేశారు. ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహకారాలు అందించి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే ధనలక్ష్మి భరోసా ఇచ్చారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, సర్పంచ్ శంకరబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం


ఎంపీడీవో కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ సీతమ్మ తదితరులు

ముంచంగిపుట్టు: ఎంపీడీవోగా బాధ్యతలను చేపట్టిన ఎస్.కిరణ్‌కుమార్‌ను ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, భాగ్యవతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి, ఘనంగా సన్మానించారు. పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు సహకరించాలని, మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఎంపీడీవోను వారంతా కోరారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సుభాష్‌చంద్ర, కమల, మల్లికార్జున్, సుబ్బలక్ష్మి, నాయకులు జగబందు, గాసిరావు, సురేష్, సాధురాం, అప్పారావు, పితాష్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి సాయం


బాధితుడికి ఆర్థిక సాయమందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య

చింతపల్లిరూరల్: కోమ్మంగి పంచాయతీ రవిరింతాడకి చెందిన వనగల లక్ష్మయ్య బస్సు ప్రమాదంలో గాయపడడంతో అతని కాలు పూర్తిగా దెబ్బతింది. ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఇటీవల గడప గడపకు కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని సందర్శించినప్పుడు బాధితుడు తన సమస్యను విన్నవించాడు. దీంతో ఆమె రూ.10 సొంత నిధులు సహాయంగా ప్రకటించారు. ఈ మేరకు నగదును జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య బుధవారం అందజేశారు. ఎంపీపీ అనూషదేవి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత, సర్పంచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు జన నీరాజనం

● ఎమ్మెల్యేలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, నాగులపల్లి ధనలక్ష్మికి గ్రామాల్లో ఘన స్వాగతం


గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి


మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

సాక్షి, పాడేరు: గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఏజెన్సీ అభివృద్ధికి పెద్దపీట వేసిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలంలోని గుత్తులపుట్టు సచివాలయం పరిధిలో జి.ముంచంగిపుట్టు పంచాయతీలోని కావురాయి, నేరేడువలస, బోసరి, పాతరపుట్టు, జల్లిపల్లి, జి.ముంచంగిపుట్టు, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ మహిళలు హారతులిచ్చి, పూలమాలల వేసి ఘన స్వాగతం పలికారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జయహో నినాదాలతో గిరిజన గ్రామాలు హోరెత్తాయి. ఆయా గ్రామాల్లో 372 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఎంతో మేలు జరుగుతోందని, , సీఎం జగన్ మోహన్‌రెడ్డికే మరలా పట్టం కడతామని గిరిజనులు ప్రకటించారు.

గిరిజనుల అభ్యున్నతే ధ్యేయం : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో గిరిజనులు అభివృద్ధి లేక అనేక ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ అధికారంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్నారన్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, వ్యవసాయాభివృద్ధి కోసం రాయితీపై విత్తనాలు అందజేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని గిరిజనులు అభివృద్ధి చెందాలన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా నిరుద్యోగ గిరిజనులకు ఉద్యోగాలు ఇచ్చారని, వారంతా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు. సర్పంచ్‌లు రాంబాబు, నీలకంఠం, సన్నిబాబు, ఎంపీటీసీ సభ్యులు నరసింహమూర్తి, చిట్టమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు సరస్వతి, మాజీ ఎంపీపీ మంగ్లన్నదొర, నాయకులు సూరిబాబు, సుశీల, రామసత్యవతి, ఉర్వశిరాణి, బొంజుబాబు, రాజారావు, మోహనరావు, సరోజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని రాయపల్లిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయోజనాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం శివారు గ్రామాల్లో సైతం మౌలిక సదుపాయాలు కలిప్తోందన్నారు. నిరుపేద గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు పథకాలు అమలుచేస్తోందన్నారు. సచివాలయాలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ.20 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణదొర, సర్పంచ్ విశ్వనాథం, నాయకుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

45 మందికి వైద్య పరీక్షలు


విద్యార్థులకు ఆరోగ్యంపై సూచనలిస్తున్న డాక్టర్ భాస్కర్

అడ్డతీగల: వేటమామిడిలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎల్లవరం పీహెచ్‌సీ వైద్యాధికారి భాస్కర్ నిర్వహించారు. శిబిరంలో 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు శుభ్రత, ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. శిబిరానికి రాలేని పలువురి రోగుల ఇళ్లకు వెళ్లి వైద్యసేవలందించారు. 104 వాహన వైద్యులు నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దేముడుకు నివాళి

గూడెంకొత్తవీధి: మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు వర్ధంతిని ఏబులంలో సీపీఐ నేతలు బుధవారం నిర్వహించారు. నాయకులు రాజుబాబు, సత్తిబాబు మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం దేముడు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా దేముడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబు, చిన్నారావు, చంటి, పద్మ, వరహాలమ్మ పాల్గొన్నారు

నిధుల కొరత లేదు అభివృద్ధి పనులు చేపడతాం

● రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే


ప్రజాప్రతినిధులతో సమావేశమైన ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

వై.రామవరం: నిధులు కొరతలేదని త్వరలో అన్ని అభివృద్ధి పనులు చేపడతామని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే అన్నారు. మండలంలో ఆయన బుధవారం పర్యటించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమై, మండల అభివృద్ధిపై సమీక్షించారు. అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయిన పలు గ్రామాల రోడ్లు, కొండవాగులపై వంతెనలు, వై.రామవరం- మఠం భీమవరం రోడ్డు నిర్మాణం తదితర అంశాలను ప్రజా ప్రతినిధులు పీవో దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై పీవో స్పందిస్తూ త్వరలో అటవీశాఖ అభ్యంతరాలు తొలగిపోతాయని, రెండు నెలల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణాలు ప్రారంభించేలా చూస్తామన్నారు. నిధులు కొరతలేదని, ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల్లో ఎక్కువశాతం వై.రామవరం మండల అభివృద్ధికే కేటాయిస్తున్నామన్నారు. దీంతో ప్రజాప్రతినిధులు పీవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ విశ్వమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు కనకరాజు, భారతిబాబు, బాబి, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డేవిడ్‌రాజు, తహసీల్దార్ కె.సుధాకర్, ఏపీఓ ప్రకాశరావు తదితరులున్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ


విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎంపీడీవో సీతయ్య

చింతపల్లి: తాజంగి కస్తూర్బా గాంధీ పాఠశాలను ఎంపీడీవో సీతయ్య బుధవారం సందర్శించారు. విద్యార్థులకు అందజేస్తున్న మెనూపై ఆరా తీశారు. పాఠశాల నిర్వాహకులు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులు వివరాలను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. డాక్టర్ నిరజ తదితరులున్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు


రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం


రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో నగేష్

డుంబ్రిగుడ: గ్రామ సచివాయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గుంటసీమ గ్రామ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని స్థానికులు ఎంపీపీ బాక ఈశ్వరికు ఫిర్యాదు చేయడంతో, స్పందించిన ఎంపీపీ విషయాన్ని ఎంపీడీవో నగేష్‌కు తెలియజేశారు. ఈ మేరకు గుంటసీమ, గేదలబంద, అరమ గ్రామ సచివాలయాలను ఎంపీడీవో నగేష్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులకు సమయానికి రావాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు.

హుకుంపేట: రంగశీల, బారపల్లి సచివాలయ కేంద్రాలను జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం బుధవారం సందర్శించారు. రికార్డులు పరిశీలించి, సంక్షేమ పథకాల అమలుతీరుపై ఆరా తీశారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అనంతరం హుకుంపేట ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు పలు సబ్జెక్టులలో ప్రశ్నలు వేశారు. విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


మెట్టబాదిపుట్టులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, నేతలు


చిన్నఉరుములో బోరు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ విజయకుమారి

ముంచంగిపుట్టు: జర్జుల పంచాయతీ బోదిలిగూడ, బంగారుమెట్ట పంచాయతీ మెట్టబాదిపుట్టులో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచ్‌లు పోర్తిమ, రత్న, ఎంపీటీసీ సభ్యులు కొండమ్మ, విజయలక్ష్మి బుధవారం శంకుస్థాపన చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు జగబందు, కొండలరావు, పద్మారావు, జగన్నాథం, పులిరాజు, రాంప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: చిన్న ఉరుము గ్రామంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరైన బోరు బావి పనులను సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు విజయకుమారి బుధవారం ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు సన్యాసిదొర, నాయకులు బాబూరావు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న సర్పంచ్ అరుణకుమారి

చింతూరు: నర్సింహాపురంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నాడు-నేడు ద్వారా చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు సర్పంచ్ అరుణకుమారి బుధవారం భూమిపూజ చేశారు. హెచ్‌ఎం వెంకటనారాయణ, రాంప్రసాద్, జానకమ్మ, రాంబాబు, ఫకీర్‌దొర, సీతారామయ్య పాల్గొన్నారు

ఏపీవోగా సురేష్



రాజవొమ్మంగి: స్థానిక ఉపాధి హామీ కార్యాలయం ఏపీఓగా వి.సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గంగవరం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు.

అంకితభావంతో పనిచేయాలి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు విజయ

కూనవరం: నర్సింగపేట ఆశ్రమ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న టీఏఆర్ఎల్ (టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ ప్రోగ్రాం) శిక్షణ చివరి రోజు కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, పార్టీ మండల కన్వీనర్ కోటేశ్వరరావు, ప్రేమ్‌సందు తదితరులున్నారు.

కొండలు ఎక్కి.. గెడ్డలు దాటి..


ఎల్.పెదపాడు గ్రామానికి నడచి వెళ్తున్న ఎంపీడీవో ఇతర అధికారులు

గూడెంకొత్తవీధి: కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు మారుమూల గ్రామాల్లో ఎంపీడీవో ఉమామహేశ్ పర్యటిస్తున్నారు. దేవరాపల్లి పంచాయతీలో ఎల్.పెదపాడు గ్రామాన్ని ఎంఈవో చంద్రశేఖర్, ఈవోపీఆర్‌డీ పాపారావు, కార్యదర్శి రాజ్యలక్ష్మితో కలిసి బుధవారం పర్యటించారు. కొండలు ఎక్కి.. గెడ్డలు దాటి కాలినడకన వారు గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనంతో పాటు పాఠశాల భవనాన్ని ఆయన సందర్శించారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి రోడ్డు ఏర్పాటుచేయాలని స్థానికులు కోరారు. ఆయన మాట్లాడుతూ సమస్యలన్నీ త్వరలో పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు. గ్రామానికి రోడ్డు సమస్యను కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ పలు సంక్షేమ పథకాలు అందడం లేదని ఎంపీడీవోకు వివరించారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి


ఓటు నమోదుకు దరఖాస్తు అందజేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి

అనంతగిరి: పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంపీపీ శెట్టి నీలవేణి తెలిపారు. మండలంలోని పినకోట, పెదకోట, జీనబాడు, కివర్ల పంచాయతీల్లో పర్యటించి, పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.

డుంబ్రిగుడ: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు గుంటసీమ, అరకు, కించుమండ, కోల్లాపుటు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం పర్యటించి, పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కుని వినియోగించుకోవాలని సూచించారు. నాయకులు సింహాచలం, కృష్ణారావు, గణపతి, సునీల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తత అవసరం

మాకవరపాలెం: తెగుళ్ల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో చిరంజీవి సూచించారు. మండలంలోని బూరుగుపాలెం, పైడిపాలతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం పర్యటించిన ఆయన వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా వరి పంటకు బ్యాక్టీరియా(ఎండు)తెగులు, సుడిదోమ తెగుళ్లు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. వీటి నివారణకు యూరియా వాడకాన్ని తాత్కాలింగా నిలిపివేయాలని సూచించారు. ఆయన వెంట సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఉన్నారు.

మధ్యాహ్నం వేళల్లో పిచికారీ వద్దు

రావికమతం: వరి పొలాలకు ఆశించిన తెగుళ్ల నివారణకు మధ్యాహ్న సమయంలో మందు పిచికారీ చేయరాదని డాట్ శాస్త్రవేత్త ప్రదీప్ కుమార్ సూచించారు. మేడివాడలో పలువురు రైతుల వరి పొలాలను బుధవారం ఆయనతో పాటు అనకాపల్లి డీఆర్‌సీ ఏవో విజేత, ఏఈవో సాయివాణి పరిశీలించారు. కొంత మంది రైతులు మధ్యాహ్న సమయంలో మందు పిచికారీ చేయడం చూసి వారించారు. ఉదయం పది గంటల లోపు, మధ్యాహ్నం మూడు గంటల తర్వాత మాత్రమే మందు పిచికారీ చేయాలన్నారు. ఈ సందర్భంగా గొర్లి కృష్ణంరాజు, శ్రీనివాసరావు, దొంగల అప్పలనాయుడు, సేనాపతి శ్రీను అనే రైతులకు ప్రభుత్వం అందించిన వరి మినీ కిట్లను అందించారు.

నాడు-నేడు పనుల తనిఖీ


పాఠశాలలో నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర

రాజవొమ్మంగి: సంజీవనగర్ ఎంపీపీ పాఠశాల, జడ్డంగిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంపీడీవో కె.బాపన్నదొర బుధవారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించారు. హెచ్‌ఎంలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు పలు సూచనలిచ్చారు. పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

30న ధ్యాన యోగ సమారాధన

అడ్డతీగల: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం వీర్లంకపల్లి వద్ద రామకృష్ణ గార్డెన్స్‌లో ఈనెల 30న కార్తీక మాస ధ్యాన యోగ సమారాధన నిర్వహించనున్నట్టు ప్రణవ సంకల్ప యోగా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పతంజలి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనదలిచేవారు తమ పేర్లను ఈనెల 28లోగా నమోదు చేసుకోవాలన్నారు. కనీస రుసుం పెద్దలకు ఒక్కొక్కరికి రూ.200 కాగా, పిల్లలకు ఉచితం అన్నారు. ఆదివారం ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు చిన్నారులకు యోగాభ్యాసం, వివిధ పోటీలు, 9 గంటల నుంచి 12 గంటల వరకూ సాంస్కృతిక కార్యక్రమాలు, భోజన విరామం అనంతరం 2 నుంచి 3 గంటల వరకు ధ్యాన్య సాధన, అనంతరం ఆటల పోటీలు, విజేతలకు బహుమతులు ప్రదానం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

'ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించాలి'


మాట్లాడుతున్న సీతారాం

ఎటపాక: ఎర్రబోరు గ్రామంలో బుధవారం జరిగిన సీపీఎం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మంతెన సీతారాం మాట్లాడుతూ చింతూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. డివిజన్‌కు ఆర్డీవోగా ఐఏఎస్ అధికారిని నియమించాలన్నారు. ఐటీడీఏ పరిధిలోని నాలుగు మండలాలను అభివృద్ధి చేయాలని, వరద బాధితులు, నిర్వాసితులకు సాయం అందించాలన్నారు. వీరమ్మ, కిరణ్,అజయ్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎస్టీ కమిషన్ చైర్మన్ రవిబాబుకు వినతిపత్రం అందజేస్తున్న పశుసంవర్ధక శాఖ కాంట్రాక్టు అటెండర్లు

అరకులోయ రూరల్: కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న పశుసంవర్ధక శాఖ, గిరిజన సంక్షేమ గురుకులం, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొండబాబు, రాజు, నాగభుషణ్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

చింతూరు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ఐటీడీఏకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలని, ఏజన్సీ డీఎస్సీని అమలుచేయాలని కోరారు. రమణారెడ్డి, వెంకయ్య, రామారావు తదితరులున్నారు.

భక్తులతో కిటకిట

రాజవొమ్మంగి: మండలంలోని ఆలయాల్లో బుధవారం కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలన్నీ భక్తులతో కళకళలాడాయి. మహిళలు అరటి డొప్పల్లో వెలిగించిన నేతి దీపాలను నదుల్లో విడిచి పెట్టారు. వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సాయంత్రం ఆకాశదీపాలను వెలిగించారు. శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.